నిరుపేదలకు అన్నదానం

విశాలాంధ్ర-మంగళగిరి : విజయ హెల్త్ కేర్ ట్రస్ట్ ఆధ్వ ర్యంలో పలు సేవా కార్యక్ర మాలు నిత్యం జరుగుతూనే ఉన్నాయి. అదే రీతిలో శని వారం వడ్డేశ్వరం రైల్వే గేట్ పక్కనగల నిరుపేదలకు దాత సుస్మిత సహకా రంతో కేక్‌లు, చాక్లెట్లు, పండ్లు, భోజనం ఏర్పాటు చేయడం జరిగింది. ఇక్కడివారు కనీస మౌలిక సదుపాయాలు లేకుండా కరెంటు కూడా లేకుండా చిమ్మచీకట్లో జీవనం సాగిస్తున్నారని, ప్రభుత్వం వారు చొరవతో వారిని అక్కున చేర్చుకుని వారికి కనీస సదుపాయాలు ఏర్పాటు చేయాలని ట్రస్ట్ ఫౌండర్ కాగితాల స్వాతి గౌడ్ కోరారు. ఎవరైనా దాతలు పేదవారికి సహాయం చేయాలనుకుంటే విజయ హెల్త్ కేర్ ట్రస్ట్‌ను సంప్రదించవచ్చని తెలిపారు.

ఎస్ఆర్ఎంలో జాతీయ విద్యావేత్తల నాయకత్వ సదస్సు

విశాలాంధ్ర-మంగళగిరి : ఏపీ ఎస్ఆర్ఎం యూనివర్సిటీలో శనివారం ఉదయం జాతీయ విద్యావేత్తల నాయ కత్వ సదస్సు ప్రారంభమైంది. ఉత్తరాది రాష్ట్రాలకు చెందిన 26 నగరాల నుంచి 50 మంది స్కూల్ ప్రిన్సిపాళ్లు సదస్సుకు హాజరయ్యారు. సృజనాత్మక బోధనా పద్ధతులపై సమగ్రంగా సమీక్షించేందుకు ఏపీ ఎస్ఆర్ఎం యూనివర్సిటీ అడ్మిషన్స్ విభాగం ఈ సదస్సును ఏర్పాటు చేసింది. వైస్ ఛాన్సలర్ ఆచార్య మనోజ్ కుమార్ ఆరోరా జ్యోతి ప్రజ్వలనతో సదస్సును ప్రారంభించారు. జావా, పైతాన్, సీ ప్లస్ వంటి కంప్యూటర్ కోర్సులను స్కూల్ స్థాయిలోనే విద్యార్థులకు పరిచయం చేయాల్సిన అవసరం ఉందని వీసీ మనోజ్ అభిప్రాయపడ్డారు. సృజనాత్మక బోధనా పద్ధతులపై పరస్పరం చర్చించుకోవడమే కాకుండా విద్యార్థుల అభిరుచులకు అనుగుణంగా బోధన జరిగే తీరుపై బృంద చర్చలు జరిపేందుకు జాతీయ స్థాయిలో ప్రిన్సిపాల్స్ సమ్మేళనాన్ని ఏర్పాటు చేశామని ఎస్ఆర్ఎం అడ్మిషన్స్ డైరెక్టర్ ఆచార్య యలంపల్లి శివశంకర్ పేర్కొన్నారు. అనంతరం ఎస్ఆర్ఎం వర్సిటీ డీన్ డాక్టర్ విష్ణుపథ్ నూతన బోధనా పద్ధతులపై ప్రిన్సిపాళ్లతో చర్చాగోష్టిని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో యూనివర్సిటీ రిజిస్ట్రార్ డాక్టర్ ప్రేమ కుమార్, డీన్ డాక్టర్ భరద్వాజ్ తదితరులు పాల్గొన్నారు.

గుంటూరులో మ్యాక్సివిజన్ సూపర్ స్పెషాలిటీ నేత్ర వైద్యశాల సేవలు ప్రారంభం

విశాలాంధ్ర-గుంటూరు : గొలుసు ప్రైవేట్ నేత్ర సంరక్షణ హాస్పిటల్స్ కలిగిన ప్రముఖ మ్యాక్సివిజన్ సూపర్ స్పెషాలిటీ నేత్ర వైద్యశాలలు వారు తమ 46వ సూపర్ స్పెషాలిటీ నేత్ర వైద్యశాలను గుంటూరులో శనివారం ప్రారంభించారు. జిల్లాలోనే పేరొందిన నేత్ర సంరక్షణా వైద్యులు డాక్టర్ ఏవీవీ రామలింగారెడ్డి భాగస్వామ్యంతో ఈ సెంటర్ ప్రారంభమైంది. 2021లో డాక్టర్ ఏవీవీ రామలింగారెడ్డి మ్యాక్సివిజన్ సూపర్ స్పెషా లిటీ నేత్ర వైద్యశాలలు వారి సహకారంతో జాయింట్ వెంచరుగా డాక్టర్ రామలింగారెడ్డి మ్యాక్సివిజన్ నేత్ర వైద్యశాల ప్రారంభించారు. అనతికాలంలోనే మాచర్లలో ప్రారంభించారు. ఇప్పుడు గుంటూరులో ప్రారంభమైన హాస్పిటల్ మూడవది. మ్యాక్సీ విజన్ నేత్ర వైద్యశాల మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ రామలింగారెడ్డి మాట్లా డుతూ మ్యాక్సివిజన్ నేత్ర వైద్యశాల సహకారంతో ఆధునిక వనరులకు స్థానిక నైపుణ్యం జోడించి ఈ ప్రాంత ప్రజలకు నేత్ర సంరక్షణ సేవలను అభివృద్ధిపరిచే అవకాశం కలిగినట్లు తెలిపారు.

ఉర్దూ ప్రాథమిక పాఠశాలను సందర్శించిన డీఈ

విశాలాంధ్ర-చేబ్రోలు : మండలంలోని వేజెండ్ల గ్రామంలో ఉన్న మండల పరిషత్ ఉర్దూ ప్రాథమిక పాఠశాలను ఉర్దూ పాఠశాలల ఉప తనిఖీ అధికారి ఎండీ ఖాసిం శనివారం పాఠశాల అసెంబ్లీ సమయానికి సందర్శించారు. విద్యార్థులకు పలు సూచనలు చేశారు. రానున్న సంక్రాంతి సెలవుల కాలాన్ని సద్వినియోగం చేసుకుని పార్మెటివ్ పరీక్షలకు సన్నద్ధమవ్వాలని సూచించారు. పాఠశాల రికార్డులు పరిశీలించారు. అమ్మఒడి, జగనన్న గోరుముద్ద, జగనన్న విద్యా కానుక వంటి పలు రకాల పథకాల వివరాలు సక్రమంగా రికార్డు చేయాలని సూచించారు.

రాజధాని రైతులకు తక్షణమే కౌలు చెల్లించాలి : సీపీఐ

విశాలాంధ్ర-తుళ్లూరు: రాజధాని రైతులకు ప్రభుత్వం తక్షణమే కౌలు చెల్లించాలని సీపీఐ నాయ కులు డిమాండ్ చేశారు. శని వారం రైతులకు కరపత్రాలు పంపిణీ చేశారు. అనంతరం సీపీఐ కార్యాలయంలో మీడియా సమావేశంలో సీపీఐ నాయకులు ముప్పాల శివశంకర్‌రావు మాట్లాడుతూ రాజధాని అమరావతి నిర్మాణా నికి భూసమీ కరణలో భాగంగా ఒక్కరూపాయి ఆశించకుండా 34 వేల ఎకరాల భూములిచ్చిన 29 వేల మంది రైతులకు, అసైన్డ్ రైతులకు, లంకభూముల రైతులకు వార్షిక కౌలు చెల్లించకుండా కక్ష సాధింపు ధోరణితో వున్న రాష్ట్ర ప్రభుత్వ వైఖరిని భారత కమ్యూనిస్టు పార్టీ తీవ్రంగా ఖండిస్తుందన్నారు. దశాబ్దాల కాలంగా వారసత్వ భూముల పట్టాదారులు, బ్రిటీష్ కాలంలోనే అసైన్మెంట్ చేసిన అసైన్డ్ భూముల, లంక భూముల సాగుదారులను రాజకీయ కక్షతో, పలు కుంటిసాకు లతో రాష్ట్ర ప్రభుత్వం వేధింపులకు పాల్పడుతుందన్నారు. జివి రాజు మాట్లాడుతూ 2023 సంవత్సరం మే నెలలో ఇవ్వవలసిన వార్షిక కౌలును 2024 జనవరి వచ్చినా రైతులకు జమచేయకపోవడం అన్యాయమని, కౌలు డబ్బు రానందున కుటుంబ పోషణకు, పిల్లల చదువులకు, వైద్య అవసరాలకు, పేద, చిన్న, మధ్యతరగతి రైతులు మానసిక, ఆర్థిక ఒత్తిళ్ళతో తీవ్ర ఇబ్బందులకు గురవుతూ తల్లడిల్లుచున్నారని, తక్షణమే కౌలు చెల్లించాలని డిమాండ్ చేశారు.

దేశ రక్షణకు అంకితమౌతాం

విశాలాంధ్ర-గుంటూరు : భారత సైన్యంలో పనిచేస్తోన్న తామంతా ఒకే కుటుంబంగా ఉంటూ దేశ రక్షణకు అంకితమౌతామని మేజర్ కిరణ్ కుమార్ అన్నారు. చిల్డ్రన్స్ స్పేస్ క్లబ్ ఆఫ్ ఇండియా, వైఎస్సార్ ఇంటలెక్చువల్ ఫోరం, అవర్ స్టేట్ అవర్ లీడర్ సంస్థల సంయుక్త ఆధ్వర్యంలో వ్యవస్థాపకులు జి.శాంతమూర్తి అధ్యక్షతన గుంటూరు సమీపంలోని అంకిరెడ్డిపాలెం జిల్లా పరిషత్ హైస్కూల్‌లో 'దేశ సంరక్షణలో సైనికుల పాత్ర' అనే అంశంపై అవగాహన కార్యక్రమాన్ని శనివారం విద్యార్థులకు నిర్వహించారు. ముఖ్యఅతిథిగా హాజరైన మేజర్ కిరణ్ కుమార్ మాట్లాడుతూ దేశ సరిహద్దుల్లో ఉన్న తమ కుటుంబాల అవసరాలను ఎప్పటికప్పుడు ఆర్మీ తీర్చుతుందని, ఇదే తమకు నిరంతరం ప్రోత్సాహాన్నిస్తుందని తెలిపారు. ఆర్మీ దుస్తులు (యూనిఫారం) ధరించిన తమకు దేశ పటం స్ఫూర్తిలా నిలుస్తుంద న్నారు. చేస్తోన్న పని చిన్నదైనా... పెద్దదైనా పూర్తిగా దానిపై దృష్టి కేంద్రీకరించాలని సూచించారు. మీడియా అకాడమీ ఛైర్మన్ కొమ్మి నేని శ్రీనివాసరావు మాట్లాడుతూ దేశ రక్షణకు, క్రమశిక్షణకు ఆర్మీ ప్రతీక అని అన్నా రు. పాఠశాల ఇన్‌చార్జ్ ప్రధానో పాధ్యాయులు పి.రామచంద్రయ్య, స్కూల్ డెవలప్‌మెంట్ కమిటీ సభ్యులు ఎం.సంజీవరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

పాస్‌పోర్ట్ పోయినది

గుంటూరు సిటీ, నగరంపాలెం, డోరు నెం.26-11-23/డి కాపురస్తులు లేటు **షేక్ ఫకురుద్దీన్ గారి కుమారుడు షేక్ బాషా మొహిద్దీన్ షరీఫ్ (సెల్: 89780 03656)** అను నేను నా పేరిట గల **పాస్‌పోర్ట్** నెం.P352983 (జారీ చేసిన **తేది: 28-11-1979)** ఒరిజినల్‌ను **ది.28-12-2023**న అదవి తక్కెళ్లపాడులో పోగొట్టుకున్నాను. ఎవరికైనా సదరు పాస్‌పోర్ట్ దొరికిన యెడల పై చిరునామాలో తెలియజేయగలరు.

అంగన్‌వాడీలపై ఎస్మా ప్రయోగం ప్రభుత్వ రాక్షసత్వానికి నిదర్శనం

- సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జంగాల అజయ్‌కుమార్

విశాలాంధ్ర-గుంటూరు : శాంతి యుతంగా దీక్షలు చేస్తున్న అంగన్‌వాడీల పై ఎస్మా ప్రయోగించడం రాష్ట్ర ప్రభుత్వ రాక్షసత్వానికి నిదర్శనంగా నిలుస్తుందని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జంగాల అజయ్‌కుమార్ అన్నారు. ఈ మేరకు ఆయన గుంటూరు మల్లయ్య లింగంభవన్ నుంచి ఒక వీడియో సందేశాన్ని శనివారం విడుదల చేశారు. తమ న్యాయబద్ధమైన కోర్కెల సాధన కోసం అనేక రోజులుగా సమ్మె చేస్తున్న అంగన్‌వాడీలపై బెదిరింపు ధోరణితో వ్యవహరిస్తున్న ప్రభుత్వం నేడు ఎస్మా చట్టాన్ని ప్రయోగించి అత్యంత దుర్మా ర్గానికి ఒడిగట్టిందన్నారు. ఒకవైపు మంత్రుల ఉప సంఘం అంగన్‌వాడీ నాయకులతో చర్చలు కొనసాగిస్తూనే సంక్రాంతి పండుగ తరువాత చర్చిద్దా మంటూ దాటవేసి మరోవైపు హఠాత్తుగా ఎస్మా చట్టాన్ని ప్రయోగించడం దారుణ మని అన్నారు. జగన్ ప్రభుత్వం ధరలు విపరీతంగా పెరిగి తినడానికి సక్రమంగా తిండి దొరకని దుస్థితిలో ఉన్న అంగన్‌వాడీలు, ఆశా కార్యకర్తలు తమ గోడును వెల్లబోసుకునేందుకు ఉద్యమాన్ని నిర్వహిస్తుంటే ఎస్మా పేరుతో బెదిరింపులకు దిగడం సమం జసం కాదని అన్నారు. సమ్మెను అణచా లని రాష్ట్ర ప్రభుత్వం నిరంకుశ వైఖరితో చేసిన ఈ ప్రయోగం అంగన్‌వాడీ ఉద్యమాన్ని మరింత తీవ్రతరం చేస్తుందని హెచ్చరించారు. ప్రజలు సైతం అంగన్‌వాడీల బాధలు అర్థం చేసుకుని వారికి అండగా నిలవాలని, ప్రభుత్వ మెడలు వంచేలా పోరాటాన్ని కొనసాగించాలని పిలుపునిచ్చారు.

స్థిరాస్తి హక్కుల చట్టం ప్రజలకు ఎంతో నష్టం

- హైకోర్టు న్యాయవాది ఎంవీ రాజారామ్

విశాలాంధ్ర-గుంటూరు వైద్యం : ఆంధ్రప్రదేశ్‌లో వైసీపీ ప్రభుత్వం ఇటీవల తెచ్చిన స్థిరాస్తి హక్కు చట్టం-23 ఎంతో వివాదా స్పదమైందని, దీనివల్ల ప్రజలకు ఎంతో నష్టం జరుగుతుందని హైకోర్టు న్యాయవాది ఎంవీ రాజారామ్ ఆవేదన వ్యక్తం చేశారు. శనివారం ఉదయం స్థానిక బ్రాడీపేటలోని బాలానంద కేంద్రంలో స్థిరాస్తి హక్కు చట్టం ప్రజలకు వరమా? శాపమా? అనే అంశంపై రాజ్యాంగ చర్చా వేదిక నిర్వహించిన సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఈ చట్టంలో వివాదాల పరిష్కారానికి హైకోర్టు కింది స్థాయి కోర్టులకెళ్లే అవకాశాన్ని ఇవ్వకపోవడం.. రెవిన్యూ సిబ్బంది అన్ని టైటిల్స్ వ్యవహారాలు చూడడం ఎంత మాత్రం మంచిది కాదన్నారు. ప్రభుత్వం ఈ చట్టాన్ని ఉపసంహరించుకుని ప్రజల స్థిరాస్తులకు భద్రత కల్పించాలని ఆయన కోరారు. మరో హైకోర్టు న్యాయవాది ఎస్ఆర్.శంకు మాట్లాడుతూ స్థిరాస్తి హక్కు చట్టం ఎంతో ప్రత్యేకమై ందని, కంప్యూటర్‌లో ఫీడ్ చేసేటప్పుడు ఏమాత్రం అవకతవకలు జరిగినా యజమాని హక్కుకు భంగం ఏర్పడుతుం దన్నారు. ఇలాటి చట్టాలు కఠినంగా ఉండాల న్నారు. హైకోర్టు మాజీ న్యాయమూర్తి డాక్టర్ జస్టిస్ కేజి శంకర్ మాట్లాడుతూ ఇది న్యాయవాదులకు మాత్రమే సమస్య కాదని, ప్రజలందరి సమస్య అని గుర్తు చేశారు. ఈ చట్టం విషయంలో ప్రభుత్వం పునరాలో చించాలని సూచిం చారు. రాజ్యాంగ చర్చా వేదిక అధ్యక్షులు నడింపల్లి గురుదత్ మాట్లాడుతూ ప్రజల్లో ఈ చట్టంపై అవగాహన కల్పించాల్న లక్ష్యంతోనే ఈ సమావేశం నిర్వహించామని అన్నారు. కార్యదర్శి అవధానుల హరి మాట్లాడుతూ స్థిరాస్తి హక్కు చట్టంపై ప్రజలు దృష్టి సారించాలని కోరారు. రాజ్యాంగ చర్చా వేదిక గౌరవాధ్యక్షులు మేడా శ్రీనివాస్, సంయుక్త కార్యదర్శి డాక్టర్ సేవకుమార్, జొన్నలగడ్డ రామారావు, తదితరులు పాల్గొన్నారు.

యువత ఉద్యోగాలు ఇచ్చే స్థాయికి ఎదగాలి

విశాలాంధ్ర-తాడేపల్లి: యువత ఉద్యోగాల కోసం విదేశాలు వెళ్లడం ఒకప్పటి మాట కానీ ఇప్పుడు మన దేశంలో పెరిగిన స్టార్టప్‌ల ద్వారా మనదేశంలో ఉన్న యువత పదిమందికి ఉద్యో గాలు ఇచ్చే స్థాయికి చేరుకుంటుందని ఎపి రాష్ట్ర ప్రత్యేక కార్య దర్శి బి.సుందర్ అన్నారు. కెఎల్ డీమ్డ్ యూనివర్శిటీలోని ఆర్ అండ్‌డి థియేటర్‌లో నిర్వహించిన ఇన్నోవేటివ్ భారత్ ఇనిస్టిట్యూషన్స్ ఇన్నోవేషన్ కౌన్సిల్ ప్రాంతీయ సదస్సుకు ముఖ్య అతిథిగా హాజరయిన ఆయన పరిశ్రమల వ్యవస్థాపకులను ద్దేశించి ప్రసంగించారు. గత నాలుగేళ్లతో పోలిస్తే భారత్‌లో స్టార్టప్‌ల సంఖ్య గణనీయంగా పెరిగిందన్నారు. 2019లో 400 వందల స్టార్టప్‌లు ఉండగా అవి 2023 నాటికి ఒక లక్షా ఇరవై వేలకు చేరుకోవడం సంతోషకరమన్నారు. రానున్న 25 ఏళ్లలో విదేశాల యువత భారత్ లో ఉద్యోగాల కోసం వరుస కడతారని అన్నారు. కేంద్ర నూతన ఆవిష్కరణల విద్యా విభాగ శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ దీపన్ సాహూ, ఎఐసిటి అసిస్టెంట్ డైరెక్టర్ కె. సుబ్బారావు, ఎఐసిటి సలహాదారు డాక్టర్ రాఘబ్ దాష్ లు గౌరవ అతిథులుగా హాజరయి జ్యోతి ప్రజ్వలన చేసి సదస్సును ప్రారంభించారు. అనంతరం కేంద్ర నూతన ఆవిష్కరణల విద్యా విభాగ శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ దీపన్ సాహూ మాట్లాడుతూ ప్రధాని నరేంద్ర మోది ప్రవేశ పెట్టిన వికసిత్ భారత్, భారత్ సంకల్ప యాత్ర వంటి కార్యక్రమాల ద్వారా గ్రామీణ ప్రాంతాలు అభివృద్ధి చెందడంతో పాటు రానున్న కాలంలో ప్రపంచాన్ని ఎదుర్కునే ఆర్థిక శక్తి భారత్ యువత దేశ భక్తిలోనే దాగి ఉందన్నారు. కెఎల్ వర్శిటీ వైస్ చాన్సలర్ డాక్టర్ జి.పార్థసారదివర్మ మాట్లా డుతూ ఐఐసి విజయవాడ ప్రాంతీయ సదస్సుకు దేశ వ్యాప్తంగా ప్రతినిధులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారని తెలిపారు. కెఎల్ విశ్వవిద్యాలయం ఉపాధ్యక్షులు డాక్టర్ కోనేరు రాజా హరీన్, ప్రో వైస్ చాన్సులర్లు డాక్టర్ ఎవిఎస్ ప్రసాద్, డాక్టర్ ఎన్.వెంకట్ రామ్, రిజిస్ట్రార్ డాక్టర్ కె,సుబ్బారావు, డిజైన్ థింకింగ్ ఇన్నోవేషన్ డైరెక్టర్ డాక్టర్ కె.నరసింహరాజు, కెఎల్ టిఫ్ సిఇఒ అలోక్ గోవిల్ తదితరులు పాల్గొన్నారు.

రాజధాని రైతులకు తక్షణమే కౌలు చెల్లించాలి

విశాలాంధ్ర-మంగళగిరి : రాజధాని రైతులకు తక్షణమే కౌలు చెల్లించాలని సీపీఐ నియోజకవర్గ కార్యదర్శి చిన్ని తిరుపతయ్య డిమాండ్ చేశారు. మంగళగిరి రాజధాని ప్రాంతమైన కురగల్లు గ్రామంలో శనివారం సాయంత్రం రాజధాని రైతులకు తక్షణమే కౌలు చెల్లించాలని సీపీఐ గుంటూరు, ఎన్టీఆర్ జిల్లా సమితులు ఆధ్వర్యంలో ఈ నెల 8న ఉదయం 10 గంటలకు ఏపీ సీఆర్‌డీఏ కమిషనర్ కార్యాలయంలో రిప్రజెంటేషన్ కార్యక్రమంలో పాల్గొనాలని సీపీఐ నియోజకవర్గ కార్యదర్శి చిన్ని తిరుపతయ్య, మండల కార్యదర్శి జాలాది జాన్ బాబు, గ్రామ శాఖ కార్యదర్శి బుర్ల శ్రీనివాసరావు, ఆర్దల వెంకట్రా మయ్య, తోట వెంకటరామయ్య కరపత్రాలను పంపిణీ చేశారు. తిరుపతయ్య మాట్లాడుతూ రాజధాని రైతులకు తక్షణమే కౌలు చెల్లించాలని, పట్టా రైతులకు ప్రతి సంవత్సరం మే నెలలో చెల్లించే కౌలుని గత తొమ్మిది మాసాలుగా చెల్లించ కుండా కాలయాపన చేసి కోర్టుపాలు చేయటం ప్రభుత్వానికి ఏ మాత్రం విజ్ఞత కాదని హెచ్చరించారు. అసైన్డ్ రైతులకు, లంక భూముల రైతులకు వార్షిక కౌలు చెల్లించకుండా కక్ష సాధింపు ధోరణితో ఉన్న రాష్ట్ర ప్రభుత్వ వైఖరిని సీపీఐ తీవ్రంగా ఖండిస్తుందని అన్నారు. రిప్రజెంటేషన్ కార్యక్రమంలో రైతులందరూ పాల్గొనాలని తెలియజేశారు.

క్రిస్టియన్ పేటలో చోరీ

విశాలాంధ్ర-తాడేపల్లి : మంగళగిరి తాడేపల్లి కార్పొరేషన్ పరిధిలోని క్రిస్టియన్ పేట నవోదయ కాలనీలో నివాసం ఉంటున్న గొర్ల వేణుగోపాలరెడ్డి ఇంట్లో శనివారం తెల్లవారుజామున గుర్తుతెలియని వ్యక్తులు ప్రవేశించి కబోర్డులో పెట్టిన 27 సవర్ల బంగారపు వస్తువులు, రూ.2.60 లక్షల నగదును దొంగలు దోచుకెళ్లారు. బాధితులు తాడేపల్లి పోలీస్ స్టేషన్‌కి సమాచారం అందించగా సీఐ మల్లికార్జునరావు సంఘటన స్థలానికి వెళ్లి బాధితులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

సమన్వయంతో పనిచేయండి

విశాలాంధ్ర-తాడికొండ : నియోజకవర్గంలో టీడీపీ, జనసేన పార్టీ నాయకులు సమన్వయంతో పనిచేసి తెలుగుదేశం పార్టీని గెలిపించాలని మాజీ శాసనసభ్యులు తెనాలి శ్రావణ్ కుమార్ కోరారు. నియోజకవర్గ కేంద్రమైన తాడికొండ తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో శనివారం టీడీపీ, జనసేన నాయకుల సమన్వయ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా శ్రావణ కుమార్ మాట్లాడారు.

12వ రోజు మున్సిపల్ కార్మికుల సమ్మె

విశాలాంధ్ర-తెనాలి : మున్సిపల్ కార్మికులు రాష్ట్ర కమిటీ పిలుపు లో భాగంగా తెనాలి మున్సిపల్ కార్యాలయంను ముట్టడించారు. ముఖ్యమంత్రి మున్సిపల్ కార్మికు లకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. కార్మికుల సంఖ్య పెంచి పనిభారం తగ్గించాలని, కనీస వేతనం రూ.26వేలు ఇవ్వాలని కోరారు. రూ.1000లు ఇచ్చి పోటీ కార్మికు లను తీసుకొచ్చిన ప్రభుత్వం ప్రతి రోజు మురుగులో, దుమ్ములో, ధూళిలో ప్రజల కోసం పనిచేస్తున్న కార్మికులకు జీతాలు పెంచడానికి మాత్రం చేతులురావడం లేదని కార్మికులు ఆవేదన వ్యక్తం చేశారు. మున్సిపాలిటీలో ప్రజారోగ్యం పౌర సేవలు అత్యంత కీలకమైనటువంటి రంగాలైతే వాటిలో పనిచేస్తున్న కార్మికుల పట్ల అమానుష వైఖరి విడనాడి పారదర్శకమైన చర్యలు జరిపి పరిష్కరించాలని యూనియన్ నాయకులు డిమాండ్ చేశారు. కార్యక్రమంలో నాగరాజు, జయ లక్ష్మి, సుధాకర్, భాస్కర్, శ్రీనివాసరావు రామయ్య, సుభద్ర పాల్గొన్నారు.

జగన్ పాలనలో ఇంటింటా సంక్షేమ ఫలాలు

- మంత్రి విడదల రజిని

విశాలాంధ్ర-గుంటూరు వైద్యం : రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పరిపాలనలో ఇంటింటా సంక్షేమ ఫలాలు వెల్లివిరిశాయని రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి విడదల రజిని తెలిపారు. పశ్చిమ నియోజకవర్గం 20వ డివిజన్‌లో రెండవ రోజు 'మనతో మన రజినమ్మ' కార్యక్రమాన్ని శనివారం ఉదయం నిర్వహించారు. ఈ సందర్భంగా సంపత్‌నగర్ ప్రధాన రహదారి నుంచి అయ్యప్పస్వామి గుడి, రామాలయం మీదుగా సంబూరు సుభాని కాలనీ వరకు పాదయాత్ర కొనసాగింది. ప్రతి వీధిలోని ఇంటింటికి మంత్రి రజిని వెళ్ళి వారి యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం మంత్రి రజిని మాట్లాడుతూ ప్రజల మోముల్లో ఆనందం కనిపిస్తే అది జగనన్న పాలన అని అన్నారు. చంద్రబాబు పాలనలో చీకటి రోజులు చూశారని ఆరోపించారు. ఏ ఒక్కరికీ ఆపద వచ్చినా సంక్షేమ పథకాలు రూపంలో జగనన్న ఆర్థిక భరోసా ఇస్తున్నారని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే మద్దాళి గిరి ధర్, నగర మేయర్ కావటి శివనాగ మనోహర్‌నాయుడు, డివిజన్ అధ్యక్షులు ఖాజా మొహిద్దీన్ చిష్టి, శ్యాం శేఖర్ శర్మ, అన్ని డివిజన్ల కార్పొరేటర్లు, కార్పొరేషన్ల చైర్మన్లు, పార్టీ నాయకులు పాల్గొన్నారు.

ఆరోగ్య సేవలు అందించాల్సిన బాధ్యత ఆషాలదే

- ఆషా కార్యకర్తల శిక్షణా శిబిరంలో డిఎంహెచ్ఓ విజయలక్ష్మీ

విశాలాంధ్ర-గుంటూరు వైద్యం : తమ తమ పరిధిలో ఉన్న ప్రజలందరికి ఆరోగ్య సేవలు అందించాల్సిన బాధ్యత ఆషా కార్యకర్తలుపై ఉందని గుంటూరు జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి (డిఎంహెచ్ఓ) కె.విజయలక్ష్మి పేర్కొ న్నారు. ఈ మేరకు శనివారం జరుగుతున్న ఆషా కార్యకర్తల శిక్షణా కార్యక్రమా నికి హాజరైయ్యారు. డిఎంహెచ్ఓ విజయలక్ష్మి మాట్లాడుతూ వారి పరిధిలో ఉన్న ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ వైద్య వైద్య సేవలు అందించాలని కోరారు. అర్హులైన వారికి మాతా శిశు సంరక్షణ సేవలు.. శిశువులకు వ్యాధి నిరోధక టీకాలు వేయించడం..ఫ్యామిలీ ఫిజీషియన్ కార్యక్రమంలో పాల్గొని దీర్ఘకాలిక వ్యాధిగ్రస్తులకు నెలనెలా మందులు ఇప్పించడం..గ్రామ ఆరోగ్య పారి శుధ్యం, పోషకాహారం కమిటీ సమావేశంలో పాల్గొని గ్రామంలో ఉన్న ఆరోగ్య సమస్యలను వారి దృష్టికి తీసుకువచ్చి పరిష్కరించాలని అన్నారు. డీపీహెచ్ఎన్ఓ శాంతకుమారి, హెచ్ఈఓ చంద్రశేఖర్, డీసీఎం సురేష్, పాల్గొన్నారు.

'జగన్ మాటలన్నీ నీటి మూటలే' : టీడీపీ జిల్లా తెలుగు యువత అధ్యక్షులు సాయికృష్ణ

విశాలాంధ్ర-గుంటూరు కార్పొరేషన్: "జగన్ మాటలన్నీ నీటిమూటలే" నని జాబ్ క్యాలెం డర్, మెగా డిఎస్సి, ఖాళీ పోస్టులు భర్తీ, యువ తకు ఉద్యోగ ఉపాధి అవకాశాల కల్పన పైన నీటి మూటల వంటి మాటలు కట్టిపెట్టాలని గుంటూరు జిల్లా తెలుగుయువత అధ్యక్షులు రావిపాటి సాయి కృష్ణ అన్నారు. శనివారం స్థానిక లాడ్జి సెంటర్లో జగన్ మాటలన్నీ నీటిమూటలే అని వ్రాసియున్న నీటిమూటలను తలపైన పెట్టుకొని వినూత్న రీతిలో నిరసన ప్రదర్శన నిర్వహించారు. సాయి కృష్ణ మాట్లాడుతూ సీఎమ్ఐఈ నివేదిక ప్రకారం రాష్ట్రంలో 2019 నాటికి 4.0 శాతం ఉన్న నిరుద్యోగిత శాతం డిసెంబర్ 2023 నాటికీ 6.6 శాతానికి పెరిగిందని, నిరుద్యోగ రేటు జాతీయ స్థాయిలో 17.23 శాతం ఉంటే రాష్ట్రంలో 35.14 శాతం ఎక్కువ అంటే రెండింతలు ఏపీలో ఎక్కువగా ఉన్నారని తెలిపింది. అమరా వతి నిర్మాణంతో 15 లక్షల ఉద్యోగాల కల్పనకు మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు శ్రీకారం చుడితే జగన్ రెడ్డి అమరావతిని నిర్వీర్యం చేసారన్నారు. కార్యక్రమంలో షేక్ ఫిరోజ్, షేక్ నాగుల్ మీరా బాబు, కిరణ్ యాదవ్, జిల్లా అధికార ప్రతినిధులు సింగు గోపి, తదితరుల పాల్గొన్నారు.

అక్రమ మద్యం కలిగి ఉన్న వ్యక్తి అరెస్ట్

విశాలాంధ్ర-పొన్నూరు: అక్రమంగా మద్యం కలిగి ఉన్న వ్యక్తిని అర్బన్ పోలీసులు పొన్నూరు పట్టణం రేపల్లె బస్టాండ్ వద్ద అరెస్టు చేశారు. అర్బన్ ఎస్ఐ హసీమ్ వివరాల ప్రకారం కొండముది గ్రామానికి చెందిన కోండ్రు పేరయ్య గ్రామంలో మద్యం విక్రయిస్తాడని అక్రమంగా మద్యం బాటిళ్లు కలిగి ఉన్నాడన్న సమాచారంతో పేరయ్యను అదుపులోకి తీసుకొని 6 మద్యం బాటిళు స్వాధీనం చేసుకొని కేసు నమోదు చేశామన్నారు.

12న మోడీ హఠావో-దేశ బచావో నినాదంతో రాష్ట్ర సదస్సు

విశాలాంధ్ర-గుంటూరు కార్పొరేషన్: రాష్ట్రానికి ప్రత్యేక హోదా, విభజన చట్టంలోని హామీలు అమలు జరప కుండా రాష్ట్రానికి తీరని ద్రోహం చేసిన మతోన్మాద బీజేపీ ఓడించి దేశాన్ని రక్షించాలని ఈ నెల 12న విజయవాడ లోని సిద్దార్ధ ఆడిటోరియంలో జరిగే రాష్ట్ర సదస్సును జయప్రదం చేయాలని సీపీఐ, సీపీఎం జిల్లా కార్యదర్శులు జంగాల అజయ్‌కుమార్, పాశం రామారావులు పిలుపు నిచ్చారు. శనివారం స్థానిక యూటీఎఫ్ జిల్లా కార్యాల యంలో భారత రాజ్యాంగ హక్కుల పరిరక్షణ వేదిక ఆధ్వర్యంలో వేదిక జిల్లా అధ్యక్షులు యస్. హనుమం తరెడ్డి అధ్యక్షతన రౌండ్ టేబుల్ సమావేశం జరిగింది. మోడిని ఓడిరచండి-దేశాన్ని రక్షించండి అనే నినాదంతో ఈ నెల 12న రాజ్యాంగ హక్కుల పరిరక్షణ వేదిక ఆధ్వర్యంలో విజయవాడ సిద్ధార్ధ కాలేజి ఆడిటోరియంలో జరిగే రాష్ట్ర సదస్సును జయప్రదం చేయాలని తీర్మానిం చారు. ఈ సందర్భంగా జంగాల అజయ్‌కుమార్, పాశం రామారావులు మాట్లాడుతూ కేంద్రలో బి.జె.పి అధికారం లోకి వచ్చాక, భారత రాజ్యాంగ మౌలిక సూత్రాలైన ప్రజాస్వామ్యం, ఫెడరలిజం, లౌకికతత్వం ప్రాథమిక హక్కులకు భంగం ఏర్పడినది. భారత వ్యవసాయ రంగాన్ని కార్పోరేట్ సంస్థల చేతికి అప్పగించే వ్యవసాయ నల్ల చట్టాలను కేంద్రం ప్రవేశపెట్టిందన్నారు. ఆ చట్టాలకు వ్యతిరేకంగా రైతాంగం వ్యవసాయ కార్మికులు, ఉద్యమించాలన్నారు. రాష్ట్రాల హక్కులను కాలరాస్తూ అధికాలన్నీ కేంద్రం గుప్పిట్లో పెట్టుకునే చర్యలను నిరశించాలని పిలుపు నిచ్చారు. అరసం రాష్ట్ర అధ్యక్షులు సి. యస్.ప్రసాద్ మాట్లాడుతూ దేశంలోని గనులు, సముద్రతీర ప్రాంతాలు, అడవులు, సహజ వనరులన్నింటిని కేంద్రం కార్పొరేట్ సంస్థలకు కారు చౌకగా కట్టబెడుతూ పేదలకు మొండి చేయి చూపుతుం దన్నారు. లౌకిక దేశంలో మైనార్టీలపై దాడులు చేస్తూ మతోన్మాదాన్ని రెచ్చగొడుతు ందని, మతోన్మాద బి.జె.పికి వ్యతిరేకంగా ప్రజలంతా ఐక్యంగా ఉద్యమించాలని పిలుపు నిచ్చారు. నల్లమడ రైతు సంఘం నాయకులు కొల్లా రాజమోహన్, సిపియం నగర కార్యదర్శి కె.నళినీ కాంత్, సిపిఐ(ఎమ్.ఎల్) నాయ కులు ఉల్లిగడ్డల నాగేశ్వరరావు, సిపిఐ (ఎమ్.ఎల్) న్యూడెమోక్రసీ నాయ కులు గనిరాజు, వేల్పూరి నరసింహరావు, సిపిఐ (ఎమ్.ఎల్) ప్రజాపోరు జిల్లా నాయకులు పి.కొటేశ్వర రావు, కాంగ్రేస్ పార్టీ నగర అధ్యక్షులు ఉస్మాన్, సిపిఐ(ఎమ్.ఎల్) రెడ్ స్టార్ పోలిట్‌బ్యూరో సభ్యులు మన్నవ హరి ప్రసాద్, వి.సి.కె పార్టీ జిల్లా నాయకులు జయసుధ, వివిధ ప్రజాసంఘాల నాయకులు తాడికొండ నరసింహరావు, అగ్బర్, ఎస్.కె.భాషా, మల్లిఖార్జునరావు, మహిళా సంఘం జిల్లా కార్యదర్శి ఎల్.అరుణ, వీధివ్యాపారుల సంఘం అధ్యక్షులు తన్నీరు సాంబయ్య, బిసి మహసభ రాష్ట్ర అధ్యక్షులు ఉగ్గం సాంబశివరావు, పౌరహక్కుల సంఘం నాయకులు నరసింహరావు, యన్నం సుధీర్‌బాబు, విల్సన్ పాల్గొన్నారు.

విశాలాంధ్ర గుంటూరు జిల్లా

పేదల సొంత ఇంటి కల సాకారం : కలెక్టర్

విశాలాంధ్ర-గుంటూరు కార్పొరేషన్: పేద, మధ్యతరగతి ప్రజల సొంత ఇంటి కలను సాకారం చేసేందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి అర్హత ఉన్న వారికి ఇంటి స్థలాలతో పాటు, పీఎంఏవై(యు) జగనన్న నగర్ హౌసింగ్ పథకం గృహ సముదాయంలో నిర్మించిన ఫ్లాట్లను పంపిణీ చేస్తున్నారని జిల్లా కలెక్టర్ ఎం వేణుగోపాల్ రెడ్డి తెలిపారు. శనివారం అడవితక్కెళ్ళపాడు లో టిడ్కో ఆధ్వర్యంలో నిర్మించిన ప్రధాన మంత్రి అవాస్ యోజన (అర్బన్), జగనన్న నగర్ హౌసింగ్ పథకంలోని గృహ సముదాయంలో ఫ్లాట్లను లబ్ధిదారు లకు పంపిణీ కార్యక్రమంలో కలెక్టర్ వేణుగోపాల్ రెడ్డి, శాసనమండలి విప్ లేళ్ళ అప్పిరెడ్డి, మేయరు కావటి శివనాగ మనోహర్ నాయుడు, శాసనసభ్యులు మద్దాళి గిరిధర్, నగరపాలక సంస్థ కమిషనర్ కీర్తి చేకూరి, టిడ్కో కార్పొరేషన్ చైర్మన్ జమ్మాన ప్రసన్న కుమార్‌తో కలసి పాల్గొన్నారు. గృహ సముదాయాల ప్రారంభోత్సవ శిలాఫలకాన్ని ఆవిష్కరించి, లబ్ధిదారులతో కలసి శాస్త్రోక్తంగా పూజలు చేసి గృహ ప్రవేశాలు చేశారు. సభలో కలెక్టర్ మాట్లాడుతూ ముఖ్య మంత్రి జగన్ మోహన్ రెడ్డి నవరత్నాల్లోని పేదలందరికీ ఇళ్ళ పథకానికి అత్య ధిక ప్రాధాన్యత ఇచ్చి రాష్ట్రంలో ఇళ్ళులేని వారికి ఇంటి స్థలాలు అందించి ఇళ్ళ నిర్మాణం చేపట్టడంతో పాటు, టిడ్కో ఆధ్వర్యంలో పీఎంఏవై(యు) జగనన్న నగర్ హౌసింగ్ పథకంలో గృహ సముదాయంలో పెద్ద ఎత్తున ఫ్లాట్‌లు అంది స్తున్నారన్నారు. లబ్ధిదారులకు రిజిస్ట్రేషన్ పత్రాలు, ఫ్లాట్ల తాళాలను అందిం చారు. ఏపి టిడ్కో చీఫ్ ఇంజనీరు గోపాలకృష్ణారెడ్డి, డైరక్టర్లు రాఘవరావు, కానూరి నాగేశ్వరి, డిప్యూటీ మేయరు బాల వజ్రబాబు, పాల్గొన్నారు.

ఏపీ ఎంఈయూ క్యాలెండర్ ఆవిష్కరణ

జంగాల అజయ్‌కుమార్

విశాలాంధ్ర-గుంటూరు వైద్యం : గుంటూరు ప్రభుత్వ సమగ్ర (జీజీహెచ్) ఆసుపత్రి ఆవరణలో ఉన్న ఏపీ మెడికల్ ఎంప్లాయిస్ యూనియన్ (ఏపీ ఎంఈ యూ) కార్యాలయం నందు యూని యన్ 7వ వార్షికోత్సవ క్యాలెండర్‌ను యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు వడ్డె బాలయ్య, బ్రాంచ్ అధ్యక్షులు కె.వెంకటేశ్వర రావు ఆధ్వర్యంలో సీపీఐ జిల్లా కార్యదర్శి జంగాల అజయ్ కుమార్, ఏఐటీయూసీ రాష్ట్ర గౌరవాధ్యక్షులు వెలుగూరి రాధాకృష్ణమూర్తి శనివారం ఆవిష్కరిం చారు. సీపీఐ నగర కార్యదర్శి కోట మాల్యాద్రి, ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి మేడా హనుమంతరావు, బ్రాంచ్ ఉపాధ్యక్షులు, సహాయ కార్యదర్శులు కుమార్ రాజా, నాగరాజు, సీహెచ్.కృష్ణ, మస్తాన్‌బీ, జ్యోత్స్న, కోటేశ్వరరావు, ఏడు కొండలు, కమలకుమారి, జయమ్మ క్యాలెండర్ ఆవిష్కరణలో పాల్గొన్నారు.

గత ప్రభుత్వంలో లంచాలు ఇస్తేనే సంక్షేమ పథకాలు

- 'వైఎస్సార్ పెన్షన్ పంపిణీ'లో నూరి ఫాతిమా



విశాలాంధ్ర-గుంటూరు వైద్యం : టీడీపీ ప్రభుత్వ హయాంలో సంక్షేమ పథకాలు అందాలంటే ఎంతోకొంత లంచం ఇస్తేనే పేద ప్రజలకు అందేవని తూర్పు నియోజక వర్గం ఎమ్మెల్యే అభ్యర్థి నూరి ఫాతిమా విమర్శించారు. ఈ మేరకు శనివారం రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన వైఎస్సార్ పెన్షన్ కార్యక్రమంలో భాగంగా తూర్పు నియోజకవర్గం యాదవ బజారులో ఉన్న కృష్ణుడి కళ్యాణ మండపంలో 3వ వార్డు కార్పొరేటర్ పోలవరపు జ్యోతి వెంకటే శ్వరరావుల ఆధ్వర్యంలో వైఎస్సార్ పెన్షన్ పంపిణీ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా నూరి ఫాతిమా మాట్లాడుతూ టీడీపీ హయాంలో అభివృద్ధి, సంక్షేమం కనుమరుగైన నేపథ్యంలో పేద ప్రజలకు జగన్‌మోహన్‌రెడ్డి ప్రతి నిరుపేదకు సంక్షేమ, అభివృద్ధి పథకాలు అందుతున్నా యని అన్నారు. ఈ కార్యక్రమంలో వైసీపీ నాయకులు తోట ఆంజనేయులు, మాదాసు మాధవరావు, చెన్నంశెట్టి బాబు, తోట మణికంఠ పాల్గొన్నారు.

నారా లోకేష్ పిలుపు... మంగళగిరి వైసీపీలో కుదుపు

విశాలాంధ్ర-మంగళగిరి : తెలుగుదేశం పార్టీ పిలుస్తోంది రా.. కదలి రా.. అంటూ వైసీపీ నేతలంతా టీడీపీలో చేరేందుకు క్యూ కడుతున్నారు. జగన్ పని అయిపోయింది.. వైసీపీ దారుణ పరాజయం ఖాయమంటూ కీలక వైసీపీ నేతలంతా టీడీపీలో చేరుతున్నారు. ముఖ్య వైసీపీ నాయకులు పార్టీని వీడుతున్నారు. ఉండవల్లి నివాసంలో శనివారం మంగళగిరికి చెందిన వైసీపీ నేతలైన ప్రముఖ వ్యాపారవేత్త అందె వెంకట ప్రసాద్, కాజ పీఏసీఎస్ మాజీ చైర్మన్ పల్నాటి నాగేశ్వరరావులతో పాటు మరో 100 కుటుంబాలు, వివిధ రంగాలకు చెందిన ప్రముఖులు, వైసీపీ నాయకులు టీడీపీలో చేరారు. వీరందరినీ నారా లోకేష్ పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. మంగళగిరి నియోజకవర్గ సర్వతోముఖాభివృద్ధికి అంతా కలిసి పనిచేద్దామని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు నందం అబద్ధయ్య, ముమ్మిడి సత్యనారాయణ, పోతినేని శ్రీనివాస్‌రావు, తోట పార్థసారథి, కొమ్మా సుకుమార్, మల్లవరపు వెంకట్, ఆకుల జయసత్య, రంగిసెట్టి నరేంద్ర(బాబి), పళ్ళబోతుల శ్రీనివాసరావు, తాటి వెంకట్రావు, నంబూరు సాల్మన్ రవి, డాక్టర్ మునగపాటి వెంకటేశ్వరరావు, గండికోట విఘ్రాఘువులు, విన్నకోట శ్రీనివాసరావు, తాత కోటయ్య, తోట సాంబశివరావు, సుంకర రఘుపతి, గాదె లక్ష్మారెడ్డి, ఉయ్యూరు సాంబి రెడ్డి, రామకృష్ణా రెడ్డి, లెనిన్ రెడ్డి, దానబోయిన రామరాజు తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ జీవోలు తగలబెట్టి అంగన్వాడీల నిరసన

విశాలాంధ్ర-పొన్నూరు: అంగన్వాడీల సమ్మెను నిషేధిస్తూ ప్రభుత్వం జీవో నెంబర్ 2ను గత వారం జారీ చేసింది. ఆరు నెలల పాటు సమ్మెలు నిరసనలు నిషేధమని పేర్కొంది. శనివారం పొన్నూరు మండల కేంద్రంలో అంగన్వాడీలు ప్రభుత్వ జీవోలను దగ్ధం చేసి తమ డిమాండ్స్ ను ప్రభుత్వం వెంటనే ఒప్పుకోవాలని నినాదాలు చేశారు. జీవోలకు భయపడేది లేదని వారు ఆగ్రహం వ్యక్తం చేశారు. అంగన్వాడి నాయకులు పిడి విజయలక్ష్మి, సుకన్య, పద్మజా, సౌమ్య, తదితరులు పాల్గొన్నారు.

BEFORE THE HON'BLE DEPUTY REGISTRAR OF CHITS: GUNTUR
(Application for reference of a Dispute to Arbitration)
DISPUTE No. 65/2023

Between:
M/s Dhanalakshmi Srinivasan Chit Funds(Andhra) Pvt. Ltd., Guntur Rep. by its Manager/Foreman
... Disputant

Vs.

MR.P.KOTESWARA RAO & OTHERS
....Opponents

Opponent No 1. Mr.Pagadala Koteswara Rao, S/o. P.Venkateswarlu, Aged 38 years, Advocate, Residing at D.No.4-16-531, 18/2 Arundelpet, Guntur.

Please take notice that the above Dispute is filed against Opp.No.1 of you and Four others for recovery of **Rs. 1,03,166/-** (Rupees one lakhs three thousand one hundred and sixty six only) and the same is posted on **23.01.2024** for the appearance of you before the Hon'ble Deputy Registrar of Chits, Guntur at **10:30 A.M.** either in person or through an Advocate. If you fail on that day the matter will be heard and decided Ex-parte basis on the material available.

(By the order of the Deputy Registrar of Chits)

M/s.Dhana Lakshmi Srinivasan Chit Funds (Andhra) Pvt. Ltd., Guntur Rep. by its Branch Manager

విశాలాంధ్ర
పల్నాడు జిల్లా

అంగన్వాడీలపై ఎస్మాచట్టాన్ని ప్రయోగించడం దారుణం

విశాలాంధ్ర-సత్తెనపల్లి: అంగన్వాడీలపై ఎస్మాచట్టాన్ని ప్రయోగించడం దారుణమని సీపీఐ పల్నాడు జిల్లా కార్యవర్గ సభ్యులు, నరిశేటివేణుగోపాల్ అన్నారు. శనివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ అంగన్వాడీల న్యాయ బద్ధమైన డిమాండ్లను ప్రభుత్వం తక్షణమే పరిష్కరించాలన్నారు. ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ప్రజా సమస్యలను గాలికి వదిలి రాజకీయాల్లో నిమగ్నమ య్యారన్నారు. అంగన్వాడీల, కార్మికుల సమస్యలు పరిష్కరించకుండా ఎమ్మెల్యేల స్థానాలు మార్చినంత మాత్రాన రానున్న ఎన్నికల్లో గెలవటం అసాధ్యమన్నరు. ప్రజాతంత్ర వాదులంతా ప్రభుత్వ చర్యలను ఖండించాలని కోరుతున్నామని నరిశేటి వేణుగోపాల్ కోరారు.

ఆరోగ్య కేంద్రంలో బంగారు తల్లి పథకం ప్రారంభం

విశాలాంధ్ర-పెదకూరపాడు : పల్నాడు జిల్లా కలెక్టర్ శివశంకర్ ఆదేశాల మేరకు బంగారు తల్లి పథకాన్ని సామాజిక ఆరోగ్య కేంద్రం హాస్పటల్ సూపరింటెండెంట్ జి.రవివర్మ శనివారం ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆడపిల్లలు ఏమాత్రం తక్కువ కాదని తెలపడమే ఈ పథకం ముఖ్య ఉద్దేశమని అన్నారు. ప్రతి మంగళవారం బంగారు తల్లి పథకాన్ని నిర్వహిస్తామని, వారంలో పుట్టిన ఆడపిల్లలందరూ తల్లిదండ్రులతో ఫోటో తీసి ఫ్రేమ్‌ని తల్లిదండ్రులకి అందజేయడం జరుగు తుందన్నారు. అందరి సమక్షంలో కేక్ కట్ చేసి ఒక పండగ వాతావరణం సృష్టించడం జరుగుతుందన్నారు. తీసిన ఫోటో ఫ్రేమ్స్‌ను తల్లి బిడ్డ ఎక్స్‌ప్రెస్ ద్వారా వారి సొంత ఊరికి చేర్చి అక్కడ ఉన్న గ్రామ పెద్దల చేత ఆ ఫోటో ఫ్రేమ్‌ని తల్లిదండ్రులకు అందజేయడం జరుగుతుందన్నారు. ఆ ఫోటోలో పుట్టిన సమయం, తేదీ అదేవిధంగా తల్లిదండ్రులు ప్రసవం చేసిన డాక్టర్లు ఉంటారని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ రమేష్, శ్యామ్, హాస్పిటల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా గీతమ్స్ హైస్కూల్లో నవోదయ ఎంట్రన్స్ పరీక్ష మోడల్ గ్రాండ్ టెస్ట్.

విశాలాంధ్ర వినుకొండ : స్థానిక సిద్ధార్థ నగర్ లోని గీతమ్స్ హైస్కూల్ లో నవోదయ ఎంట్రన్స్ పరీక్ష మోడల్ గ్రాండ్ టెస్ట్ శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా గీతమ్స్ విద్యాసంస్థల కరస్పాండెంట్ మాలపాటి కోటిరెడ్డి ముఖ్య అతిథిగా హాజరై ప్రశ్నా పత్రాలను విడుదల చేసి విద్యార్థులకు అందజేశారు. వినుకొండ పట్టణం మరియు గ్రామీణ ప్రాంతాల నుండి విద్యార్థిని విద్యార్థులు 170 మందికి పై చిలుకు ఈ పరీక్షకు హాజరయ్యారు. పరీక్ష అనంతరం అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థినీ విద్యార్థులు మొదటి బహుమతి: నిషిత్, రెండవ బహుమతి: అభిలాష్, మూడవ బహుమతి: సన్నీ శ్రీ , నాలుగో బహుమతి: జయశ్రీ , ఐదవ బహుమతి: భరత్ అందుకున్నారు. ఈ సందర్భంగా వారిని కరస్పాండెంట్ మాలపాటి కోటిరెడ్డి ప్రోత్సాహక బహుమతులు అందజేసి అభినందించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ ఎం కృష్ణవేణి ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఖాసీం జన్మదిన వేడుకలు

విశాలాంధ్ర వినుకొండ : స్థానిక హనుమాన్ నగర్‌లో శుక్రవారం రాత్రి సద్దాం టీ టైమ్స్ ఖాసీం జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పల్నాడు జిల్లా సీపీఐ కార్యదర్శి ఏ.మారుతి వరప్రసాద్, యాదవ సంఘం జాయింట్ యాక్షన్ కమిటీ చైర్మన్ మద్దుల వెంకట కోటయ్య యాదవ్, నియోజకవర్గ జనసేన సమన్వయకర్త కొంజేటి నాగ శ్రీనులు హాజరయ్యారు. ముందుగా కేక్ కట్ చేసి సద్దాం టీ టైమ్స్ ఖాసింకు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు. కార్యక్రమంలో ప్రముఖ న్యాయవాది సైదారావు, గుమ్మడి వెంకటేశ్వరరావు, గోరంట్ల సుధాకర్ యాదవ్, లింగయ్య యాదవ్, మరియు వారి మిత్రబృందం పాల్గొన్నారు.

బోధకాలు వ్యాధి నిర్ధారణకై ఇంటింటికి రక్తపూతల సేకరణ

విశాలాంధ్ర-తెనాలి : తెనాలి, ఐతానగర్‌లో ఇంటింటికి తిరిగి బోధకాలు వ్యాధి నిర్ధారణకై రక్తపూతల సేకరణ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమాన్ని జిల్లా మలేరియా అధికారి తలాటం మురళీకృష్ణ సుబ్బరాయణం పర్య వేక్షించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాత్రి సమయంలోనే రక్తపూతల సేకరణ చేయ్యాలని, మానవ రక్తంలో ఉన్న మైక్రోఫైలేరియా క్రిమిని గుర్తించవచ్చని, తద్వారా ఈ వ్యాధిని రాకముందే మందులు వాడడం ద్వారా వ్యాధిని సమూ లంగా నిర్మూలించవచ్చని తెలిపారు. ప్రజలందరూ ఈ రక్తపూతల కార్యక్రమానికి సహకరిం చాలని కోరారు. కార్యక్రమంలో హెల్త్ ఇన్‌స్పెక్టర్ గుద్దంటి రవికుమార్, మలేరియా యూనిట్ అధికారి శ్రీకంఠ ఉమాకాంత్, ఆరోగ్య విస్తరణాధికారి అందె బాలచంద్రమౌళి, శ్రీనివాసరావు, ప్రసాద్, ఆరోగ్య కార్యకర్తలు, ఆషాకార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

నేడు కౌండిన్య ఎడ్యుకేషనల్ ట్రస్ట్ స్కాలర్‌షిప్‌ల ప్రధానోత్సవం

విశాలాంధ్ర-గుంటూరు వైద్యం : గుంటూరు జిల్లా పెదకాకాని మండలం వెనిగండ్ల గ్రామ శివారు కౌండిన్య నగర్‌లో ఉన్న కౌండిన్య ఐఏఎస్ అకాడమీ భవన్‌లో ఆదివారం ఉదయం 8 గంటలకు కౌండిన్య ఎడ్యుకేషనల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో కుల మతాలకు అతీతంగా ప్రతిభ గల పేద విద్యార్థులకు స్కాలర్‌షిప్‌ల ప్రధానోత్సవం జరుగుతుందని ట్రస్ట్ చైర్మన్ డాక్టర్ ఏవి నారాయణ శనివారం పేర్కొన్నారు. రెండు తెలుగు రాష్ట్రాలలో 6వేల మందికి పైగా ప్రతిభగల విద్యార్థులకు ఒక కోటి 90లక్షల ఉపకార వేతనాలు అందించినట్లు తెలిపారు. ఈ సంవత్సరం 500 మంది విద్యార్థులకు సుమారు రూ.20 లక్షలు ఇవ్వనున్నట్లు చెప్పారు. కార్యక్రమానికి ఎమ్మెల్సీ కెఎస్ లక్ష్మణరావు, కమర్షియల్ టాక్స్ విశ్రాంత అదనపు కమిషనర్ వై.సత్యనారాయణ, విశ్రాంత ఇన్‌కమ్ టాక్స్ ప్రిన్సిపల్ చీఫ్ కమిషనర్ బి. వెంకట గోపీనాథ్, విజయవాడ పోలీస్ కమిషనర్ కాంతి రాణా టాటా, టొబాకో బోర్డు ఎగ్జిక్యూటివ్ ఆడిటర్ నందూరి ఆనంద కృష్ణ తదితరులు హాజరుకానున్నట్లు ఆయన చెప్పారు.

BEFORE THE HON'BLE DEPUTY REGISTRAR OF CHITS: GUNTUR
(Application for reference of a Dispute to Arbitration)
DISPUTE No. 60/2023

Between:
M/s Dhanalakshmi Srinivasan Chit Funds(Andhra) Pvt. Ltd., Guntur Rep. by its Manager/Foreman ... **Disputant**

Vs.

MR.U.Yedukondalu & OTHERS ....**Opponents**

Opponent No 2. Mr.Annaladasu Subba Rao, S/o. Late A.Jesuratnam, Aged 58 years, SGT, MPP School, Narasanayunipalem, Vinukonda Mandal, Guntur Dist, R/o D.No. 33-3/3 Sanjeeva Nagar, Chilakaluripet, Guntur Dist.

Please take notice that the above Dispute is filed against Opp.No.2 of you and Four others for recovery of **Rs. 8,97,452/-** (Rupees Eight lakhs Ninety seven thousand four hundred and fifty two only) and the same is posted on **23.01.2024** for the appearance of you before the Hon'ble Deputy Registrar of Chits, Guntur at **10:30 A.M.** either in person or through an Advocate. If you fail on that day the matter will be heard and decided Ex-parte basis on the material available.

(By the order of the Deputy Registrar of Chits)

M/s.Dhana Lakshmi Srinivasan Chit Funds (Andhra) Pvt. Ltd., Guntur Rep. by its Branch Manager

ఎమ్మెల్యే తీరు మార్చుకోకపోతే తగిన మూల్యం చెల్లించక తప్పదు

విశాలాంధ్ర వినుకొండ : ప్రతిపక్షాల, ప్రజా సంఘాల నాయకులను నోటి దురుసుతో దుర్భాష లాడే ఎమ్మెల్యే తీరు మార్చుకోకపోతే తగిన మూల్యం చెల్లించక తప్పదు. అఖిలపక్ష రాజకీయ పార్టీలు ప్రజా సంఘాలు వినుకొండ.

వినుకొండ శాసనసభ్యులు బొల్లా బ్రహ్మనాయుడు నియోజకవర్గంలోని రాజకీయ పార్టీల, ప్రజా సంఘాల నాయకులను నోటికి వచ్చినట్లుగా దుర్భా షలాడడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నట్లు నియోజకవర్గ అఖిలపక్ష రాజకీయ పార్టీల, ప్రజా సంఘాల సమావేశం తీవ్రంగా ఖండించింది. శనివారం నాడు శివయ్య భవన్‌లో ఏర్పాటుచేసిన అఖిలపక్ష ప్రజా సంఘాల సమావేశానికి సీపీఐ నియోజకవర్గ కార్యదర్శి బూదాల శ్రీనివాసరావు అధ్యక్షత వహించగా కార్యక్రమంలో సీపీఐ పల్నాడు జిల్లా కార్యదర్శి మారుతి వరప్రసాద్, జనసేన జిల్లా నాయకులు నిశంకర శ్రీనివాసరావు, టీడీపీ జిల్లా నాయకులు పెమ్మసాని నాగేశ్వరరావు, పల్లె మీసాల దాసయ్య, పటాన్ అయూబ్ ఖాన్, పీవీ సురేష్, సీపీఐ రైతు సంఘం నాయకులు ఉలవలపూడి రాము, కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆర్కే నాయుడు, సీపీఎం నాయకులు అంగలకుదురు ఆంజనేయులు, సీపీఐ ఎంఎల్ లిబరేషన్ జి. ఫిరోజ్, ఎంఐఎం నాయకులు షేక్ బాజీ, ఎమ్మార్పీఎస్ నాయ కులు ప్రసన్న, మాల మహానాడు దుగ్గెపోగు విజయ్ తదితర నేతలు పాల్గొని మాట్లాడుతూ రోజు రోజుకీ స్థానిక ఎమ్మెల్యే బ్రహ్మనాయుడు ప్రతిపక్ష పార్టీల ప్రజా సంఘాల నాయకులపై నోరు పారేసుకుంటూ దుర్భాషలాడుతున్నాడని శాసన సభ్యుడిగా ఆయన మాట్లాడవలసిన తీరు అది కాదని నియోజకవర్గంలో ఆయన అభివృద్ధి చేస్తుంటే ప్రతిపక్షాలు అడ్డుపడుతున్నాయని అనటం సిగ్గుచేటయిన విషయమని అధికారం పోలీసులు అధికారులు ఇంతమందిని చేతిలో పెట్టుకొని ప్రతిపక్షాలపై నోరు చేసుకొని మాట్లాడటం నీతి మాలిన చర్య అన్నారు. ఆయన చేసే అభివృద్ధి పనుల్లో ఎవరు అడ్డం వచ్చారో ఏ భవనాలు, కట్టడాలకి అడ్డుపడ్డారో చెప్పాలన్నారు. అభ్యంతరాలు ఉన్న రజకులు కోర్టుకు వెళ్లారని ఇంకా అభ్యంతరాలు ఉన్న అనేక మందికి చట్టప్రకారం కోర్టుకు వెళ్లే హక్కు ఉన్నదని దానికి ప్రతిపక్షాలను దూషించడం సరికాదని వారన్నారు. తమరు అధికారంలోకి వచ్చి ఎస్ఎస్పి కాలనీ నివాసుల ఇళ్లను కూలగొట్టి అక్కడ ఇంతవరకు ఎటువంటి కట్టడాలు నిర్మించలేదని, సురేష్ మహల్ రోడ్డులో నివసిస్తున్న పేదల ఇళ్ళు కూలగొట్టి అక్కడ ఎలాంటి అభివృద్ధి చేయలేదని నిరుపేదలైన నివాసగృహాల వారు కోర్టుకు వెళితే దానికి ప్రతిపక్షాలది బాధ్యతా మీరు మాట్లాడే దానికి అర్థం లేదని పైగా పెన్షన్లు పంపిణీ చేసే కార్యక్రమంలో ప్రతిపక్షాలను దూషిస్తూ మాట్లాడన్ని తీవ్రంగా తప్పుపట్టారు. అదే భాష ప్రతిపక్షాలు మాట్లాడితే గగ్గోలు పెడతావు అడుసు తొక్క నేల కాలు కడుగనేలా పెద్దల సామెత ప్రకారం తిట్టడం తిట్టించుకోవడం నీకు పరిపాటిగా మారిపోయిందని వారన్నారు. వినుకొండకు శాసన సభ్యునిగా నేను మాట్లాడేది వేదం నేను మాట్లాడేది సత్యం మరెవరూ మాట్లాడకూడదు ప్రతిపక్షాలు మాట్లాడితే తప్పుడు మాటలతో దూషించడం ఇది ఎంతవరకు సబబు ఏమిటి ఈయన నోటి దురుసుతనం అని ప్రజలు కూడా ప్రతిరోజు చర్చించుకుంటున్నారని వారు అన్నారు. గుండ్లకమ్మ నదిపై మీరు కడతామని చెప్పిన చెక్ డాములు ఎటు కొట్టుకుపోయాయని వారు ప్రశ్నించారు, మీరు కట్టిస్తానన్న వెటర్నరీ కాలేజీలు అగ్రికల్చరల్ కాలేజీలు ఎన్ని కట్టించారో చెప్పాలన్నారు. కులాల వారీగా మీరు పంపిణీ చేస్తాం అన్న అనేక ఇళ్ల స్థలాలు ఏమైపోయాయి అన్నారు. మీరు కొన్న భూములకు పక్కగా సిమెంట్ రోడ్లు తారు రోడ్లు, రింగ్ రోడ్లు బైపాస్ రోడ్లు వేయించుకొని రేట్లు పెంచు పెంచు కున్న తీరును ప్రజలు గమనిస్తున్నారని ప్రభుత్వ భూము లను కలుపుకున్న ఒక శాసనసభ్యుడుగా ఆరోపణలు ఎదుర్కొన్న మీ పేరు నిలిచిపోతుందని వారన్నారు. అధికా రాన్ని అడ్డం పెట్టుకొని మట్టి మాఫియా ఇసుక మాఫియా మద్యం మాఫియా పనులు చేస్తున్న ఎమ్మెల్యేగా తీవ్రమైన ఆరోపణలు ఎదుర్కొంటున్న సంగతి ప్రజలకు తెలుసని కావున మీరు చేస్తాను అని చెప్పే అభివృద్ధి చివరి మూడు నెలల్లో ప్రజలు ఎవరు నమ్మే పరిస్థితుల్లో లేరని మీ నాయకుడు జగన్మోహన్‌రెడ్డి ఎన్నికలప్పుడు మాట్లాడుతూ చివరి ఆరు మాసాల్లో శంకుస్థాపనలు, శిలాఫలకాలు వేసి ప్రజలను మభ్యపెట్టడం కాదు నిజమైన ప్రజా సేవ చేసేవారు అధికారంలోకి రాగానే మొదలు పెట్టాలి అని ఆనాడు అధికార పక్షాన్ని ప్రశ్నించిన విషయాన్ని గుర్తు పెట్టుకోవాలని ఈ నాడు మీరు కూడా అదే పని చేస్తూ ప్రజలను మభ్య పెట్టాలని చూస్తున్నారని వారు విమర్శించారు. నియోజకవర్గంలో జరిగిన అభివృద్ధి, దీనిపై జరిగిన అవినీతి పై చర్చించాలని నిర్ణయించారు.

ఇచ్చిన హామీలను విస్మరించడం సమంజసం కాదు

- ఏఐటీయూసీ రాష్ట్ర గౌరవాధ్యక్షులు వెలుగూరి

విశాలాంధ్ర-నరసరావుపేట : మున్సిపల్ కార్మికులకు రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి ఇచ్చిన హామీలను విస్మరించడం సమంజసం కాదని ఏఐటీయూసీ రాష్ట్ర గౌరవాధ్యక్షులు వెలుగూరి రాధా కృష్ణమూర్తి అన్నారు. రాష్ట్రవ్యాప్త సమ్మెలో భాగంగా నరసరావుపేట పట్టణంలో సమ్మె చేస్తున్న మున్సిపల్ కార్మికులకు వెలుగూరి మద్దతు తెలియజేశారు. అనంతరం జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ జగన్‌మోహన్ రెడ్డి ప్రభుత్వం అధికారంలోకి రాకముందు ఎన్నో హామీలు ఇచ్చి మున్సిపల్ కార్మికుల సమస్యలు పరిష్కారం అయ్యేవరకు మీతోనే ఉంటానని చెప్పి నేడు ఆ హామీలను విస్మరిం చడం సమంజసం కాదన్నారు. గత కొన్ని రోజులుగా మున్సిపల్ కార్మికులు రోడ్డుపైకి ఆందోళన చేస్తుంటే రాష్ట్ర ప్రభుత్వం నిమ్మకునీరెత్తినట్లు వ్యవహరి స్తోందని మండి పడ్డారు. వారి సమస్యలు వినడానికి కూడా ఇష్టపడటం లేదని అన్నారు. తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం మున్సిపల్ కార్మికుల సమస్యలు పరిష్కారం చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి కాసా రాంబాబు, రాష్ట్ర నాయకులు మేడా హనుమంతరావు, ఆకిటి అరుణ్‌కుమార్, ఏరియా అధ్యక్ష, కార్యదర్శులు ఉప్పల పాటి రంగయ్య, వైదన వెంకట్, మున్సిపల్ యూనియన్ నాయకులు జాక్రం డేవిడ్, దీనమ్మ, కొండమ్మ, రాంబాబు, కోటయ్య, లక్ష్మయ్య, ఏసు, హనుమంతు, సైదా, శివ, రాజు తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ బెదిరింపులకు కార్మికులు లొంగరు

విశాలాంధ్ర-చిలకలూరిపేట : ప్రభుత్వ బెదిరింపులకు, ప్రలోభాలకు కార్మికులు లొంగ కుండా సమస్యలు పరిష్కారం అయ్యే వరకు సమ్మెను ఉధృతం చేద్దామని సీపీఐ ఏరియా కార్యదర్శి నాగభైరు రామసుబ్బాయమ్మ అన్నారు. శనివారం 4వ రోజు మున్సిపల్ కార్మి కుల సమ్మె కొనసాగింది. ఈ సందర్భంగా కార్మికులు సీపీఐ కార్యాలయం ఎదుట రిలే నిరాహార దీక్షలకు దిగారు. దీక్షా శిబిరంలో కూర్చొన్న కార్మికులకు నాగభైరు రామ సుబ్బాయమ్మ, ఏపీ మహిళా సమాఖ్య ఏరియా కార్యదర్శి చెరుకుపల్లి నిర్మల, బి.భగత్ సింగ్ దండలు వేసి శిబిరాన్ని ప్రారంభించారు. నాగభైరు రామ సుబ్బాయమ్మ మాట్లా డుతూ కార్మికులకు సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని, రిటైర్‌మెంట్ బెనిఫిట్స్, పెన్షన్ సౌకర్యం కల్పించాలని, ఇంజనీరింగ్ కార్మికులకు హెల్త్, రిస్క్ అలవెన్సులు చెల్లిం చాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ప్రభుత్వం స్పందించి కార్మికుల సమస్యలు పరిష్కరించపోతే రానున్న రోజుల్లో సమ్మె మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఏఐటీయూసీ అనుబంధ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ అధ్యక్షులు కోమరగిరి చెంచయ్య, కార్యదర్శి యోగయ్య, నాయకులు పి.అక్కులయ్య, జయరామ్, బాలస్వామి, సురేష్, అంజయ్య, వై.నారాయణ, మార్తమ్మ, లక్ష్మి, అంకమ్మ, తిరుపతయ్య, శివయ్య తదితరులు పాల్గొన్నారు.

డ్రగ్ ఇన్‌స్పెక్టర్ కార్యాలయాల నిర్మాణాలకు శంకుస్థాపన

విశాలాంధ్ర-నరసరావుపేట : ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించడమే లక్ష్యంగా తమ ప్రభుత్వం ముందుకు దూసుకెళుతుందని రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి విడదల రజిని తెలి పారు. నరసరావుపేట, కావలి పట్టణాల్లో రూ.1.14 కోట్లతో కొత్తగా నిర్మించనున్న ఔషధ నియంత్రణ డ్రగ్ ఇన్‌స్పెక్టర్ కార్యాలయాల నిర్మాణానికి శనివారం నరసరావుపేట నుంచి శంకుస్థాపన కార్యక్రమాన్ని నిర్వహించారు. రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి విడదల రజిని ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ రాష్ట్రంలో ఔషధ నియంత్రణ శాఖను పూర్తి స్థాయిలో బలోపేతం చేసిన ప్రభుత్వంగా జగనన్న ప్రభుత్వం నిలిచిందన్నారు. సీఎం వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి వైద్య ఆరోగ్య శాఖకు రూ.19.9 కోట్లు మంజూరు చేశారన్నారు. తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక రాష్ట్ర వ్యాప్తంగా మొత్తం 29 కార్యాలయాల నిర్మాణానికి శ్రీకారం చుట్టారని చెప్పారు. వీటిల్లో ఒక జేడీ, ముగ్గురు డీడీ, మూడు ఏడీ, 20 డ్రగ్ ఇన్‌స్పెక్టర్, రెండు డ్రగ్ కంట్రోల్ లేబొరేటరి భవనాలు ఉన్నాయని వెల్లడించారు.

చురుగ్గా ఔషధ నియంత్రణ శాఖ:

- రాష్ట్రంలో ఔషధ నియంత్రణ శాఖ చురుగ్గా పనిచేసేలా ఎన్నో మార్పులు తీసుకొచ్చామని మంత్రి చెప్పారు. నూతన సాంకేతిక పరిజ్ఞాన్ని విస్తృతంగా వినియోగించుకోవడం ద్వారా నకిలీ మందుల చలామణిపై పూర్తి స్థాయిలో నిఘా ఉంచుతున్నామన్నారు. నార్కోటిక్ ఔషధాల విచ్చలవిడి విక్రయాలపై ప్రభుత్వం పూర్తి స్థాయిలో కొరడా ఝుళిపిస్తుందని చెప్పారు. నరసరావుపేటలోనే అనుమతులకు మించి అక్రమంగా మందులను తయారు చేస్తున్న ఓ కంపెనీని గుర్తించి ఇటీవల సీజ్ చేయడం జరిగిందని చెప్పారు. రాష్ట్రంలోని మందుల షాపుల్లో ఎలాంటి అక్రమాలు, అవకతవకలు జరుగకుండా ఉండేలా ఎప్పటికప్పుడు చర్యలు తీసుకుంటామన్నారు. ఇతర ఏ రాష్ట్రాలకు సాధ్యం కాని విధంగా ఏపీలో ఔషధనియంత్రణ శాఖ మెరుగైన ఫలితాలు సాధిస్తుందని చెప్పారు. మన రాష్ట్రంలో ఏకంగా రూ.17 వేల కోట్లు వెచ్చించి సీఎం వైద్య ఆరోగ్య శాఖను గ్రామస్థాయి నుంచి టీచింగ్ ఆసుపత్రుల వరకు అత్యాధునికంగా బలోపేతం చేస్తున్నారని వెల్లడించారు. 17 ప్రభుత్వ వైద్య కళాశాలల నిర్మాణాలకు జగనన్న నడుం బిగించారని చెప్పారు.

వైద్య ఆరోగ్య శాఖలో విప్లవం: ఎమ్మెల్యే గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి

రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి ఎన్నో సంస్కరణలు తెచ్చి విప్లవాన్ని సృష్టించారని నరసరావుపేట ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి అన్నారు. ఆరోగ్యశ్రీ ద్వారా రాష్ట్రంలో ప్రతి ఒక్కరికి ఉచితంగా వైద్యం అందిస్తున్న ప్రభుత్వం తమ ప్రభుత్వం అన్నారు. ఈ కార్యక్రమంలో ఔషధ నియంత్రణ శాఖ డైరెక్టర్ ప్రసాద్, అసిస్టెంట్ డైరెక్టర్ లక్ష్మణరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

నమ్మి గెలిపించిన ప్రజలతోనే ఉంటా: ఎమ్మెల్యే

విశాలాంధ్ర-అమరావతి : తనను నమ్మి గెలిపించిన ప్రజల అభివృద్ధి కోసం నిత్యం వారితోనే ఉంటున్నానని పెదకూరపాడు శాసనసభ్యులు నంబూరు శంకరరావు అన్నారు. మండలంలోని లింగాపురం గ్రామంలో రూ.3 వేలకు పెంచిన వైఎస్సార్ పెన్షన్ కానుకను లబ్దిదారులకు శనివారం పంపిణీ చేశారు. గ్రామంలో వీధివీధికీ వెళ్లి లబ్దిదారులకు స్వయంగా పెన్షన్ కానుక అందజేశారు. వారి యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. సీఎం జగన్ ఇచ్చిన మాట ప్రకారం పెన్షన్ ను రూ.3 వేలకు పెంచారని తెలియజేశారు. వారి ఆనందాన్ని పంచుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజలకు మంచి చేయాలన్న సీఎం వైఎస్ జగన్ ఆలోచనను తాను ఆచరణలో పెడుతున్నానన్నారు. పెదకూరపాడు నియోజకవర్గ అభివృద్ధి కోసం అహర్నిశలు కష్టపడుతున్నానన్నారు. కానీ లింగాపురంలో సచివాలయ అభివృద్ధిని అడ్డుకున్న ఘనమైన చరిత్ర టీడీపీదన్నారు. అభివృద్ధిని చూసి ఓర్వలేకపోతున్నారని మండిపడ్డారు. 2019లో లింగాపురం గ్రామంలో కేవలం 461 మందికి రూ.4.75 లక్షల పెన్షన్ మాత్రమే వచ్చేదన్నారు. కానీ ఇప్పుడు 636 మందికి ప్రతి నెలా రూ.19.08 లక్షలు వస్తున్నాయన్నారు. మరోసారి జగన్‌ను ముఖ్యమంత్రి పీఠంపై కూర్చో బెట్టేందుకు అవ్వతాతలు, వికలాంగులు, అక్కచెల్లెమ్మలు ఎదురుచూస్తున్నారని అన్నారు.

ప్రజా సమస్యలపై సత్వర నిర్ణయాలు

విశాలాంధ్ర-చిలకలూరిపేట : నాయకుడు ఇచ్చే హామీలపై ప్రజలకు నమ్మకం సడలుతుంది. నాయకులు ఇచ్చే హామీలు సంవత్సరాల తరబడి పరిష్కారానికి నోచుకోకపోవటంతో నాయకులపై విశ్వాసం సన్నగిల్లుతుంది. అయితే ఇందుకు విభిన్నంగా కొత్తగా వైఎస్సార్‌సీపీ నియోజకవర్గ సమన్వయకర్త మల్లెల రాజేష్‌నాయుడు వ్యవహరిస్తు న్నారు. సమస్యలు అడిగి తెలుసుకోవడమే కాదు. పరిష్కారానికి నోచుకొనే సమస్యలను అప్పటికప్పుడే పరిష్కారానికి కృషి చేస్తూ ఉండటంతో ఆయా వర్గాల ప్రజల్లో హర్షం వ్యక్తమౌతుంది.

24 గంటల్లోగా సీసీ రోడ్డుకు శంఖుస్థాపన...

సమన్వయకర్తగా బాధ్యతలు చేపట్టిననాటి నుంచి నియోజకవర్గ వ్యాప్తంగా పలువురు నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పలు సమస్యలను రాజేష్‌నాయుడు వద్ద ప్రస్తావిస్తున్నారు. వెంటనే ఆయా సమస్యలు పరిష్కరించాలని సంబంధిత అధికారుల దృష్టికి రాజేష్ నాయుడు తీసుకువెళ్లడంతోపాటు సత్వరమే సమస్యలు పరిష్కరించేందుకు కృషి చేస్తున్నారు. ఈ క్రమంలోనే సుభానినగర్ ఖబరస్థాన్‌కు వెళ్లే రహదారి అధ్వానంగా మారింది. మసీదుకు, ఖబరస్థాన్‌కు వెళ్లేందుకు కూడా అనేక ఇబ్బందులుపడుతున్న పరిస్థితి. ఖబంస్థాన్‌కు కనీసం జనాజా కూడా తీసుకెళ్లడం ఎంతో ప్రయాసతో కూడుకుం టోంది. ఈ నేపథ్యంలో సున్ని జమాయత్ కమిటీ గౌరవ అధ్యక్షులు, మైనార్టీ కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ దరియావలి, మసీదు కమిటీ సభ్యులు శుక్రవారం సమస్యను వైసీపీ నియోజకవర్గ సమన్వయకర్త మల్లెల రాజేష్‌నాయుడు దృష్టికి తీసుకువచ్చారు. సాయంత్రానికే అధికారులు రూ.6.5 లక్షల గడపగడపకు మన ప్రభుత్వం నిధులతో ఖబరస్థాన్‌కు ఇరువైపులా కాల్వలు, పక్కా రోడ్డు నిర్మాణం చేసేందుకు శంకుస్థాపన చేశారు. శంకుస్థాపన కార్యక్రమంలో మున్సిపల్ డీఈ తోట వెంకటరమణ, ఏఈ జ్యోతి, కౌన్సిలర్‌లు యూసుఫ్ అలి, ములకలూరి బాజిమున్నిసా నాగుల్‌మీరా, కరిముల్లా, మీరాబి, బేరింగ్ మౌలాలి, కోఆప్షన్ సభ్యులు పోలిశెట్టి మస్తాన్‌రావు తదితరులు ఉన్నారు.

ఉచిత మెడికల్ క్యాంప్‌ను సద్వినియోగం చేసుకోవాలి

విశాలాంధ్ర-గుంటూరు : పేద ప్రజల కోసం నిర్వహిస్తున్న మెగా ఉచిత మెడికల్ క్యాంప్‌లను ప్రతిఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని తెలుగుదేశం పార్టీ గుంటూరు నగర అధ్యక్షులు డేగల ప్రభాకర్ అన్నారు. శనివారం అర్బన్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ప్రభాకర్ మాట్లాడారు. ప్రజల ఆరోగ్యం కోసం నగరంలో ప్రతి ఆదివారం ఉచిత మెగా మెడికల్ క్యాంప్‌లను నిర్వహిస్తున్నామన్నారు.ఇప్పటివరకు నగరంలో 4 మెడికల్ క్యాంప్‌లను నిర్వహించామని, ప్రతి మెడికల్ క్యాంప్‌కు ప్రజల నుంచి విశేష స్పందన వస్తుందన్నారు. ఈ నెల 7న ఉదయం 10 గంటల నుంచి గుంటూరు తూర్పు నియోజకవర్గంలోని మద్దిరాల కాలనీ 6వ లైన్‌లో మెగా ఉచిత మెడికల్ క్యాంప్ నిర్వహి స్తున్నట్లు ప్రభా కర్ తెలిపారు. ప్రజలందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆకాంక్షించారు.

స్వచ్ఛ నగరాల్లో జీఎంసీకి జాతీయ స్థాయి అవార్డ్

విశాలాంధ్ర-గుంటూరు కార్పొరేషన్: కేంద్ర ప్రభుత్వ పట్టణాభివృద్ధి శాఖ స్వచ్ఛ సర్వేక్షణ్ 2023 ఏడాదికి సంబందించి ప్రకటించిన స్వచ్ఛ నగరాల విభాగంలో గుంటూరు నగరపాలక సంస్థ జాతీయ స్థాయి అవార్డ్ సాధించడం గర్వకారణమని నగర మేయర్ కావటి శివనాగ మనోహర్ నాయుడు, కమిషనర్ కీర్తి చేకూరి శనివారం అన్నారు. ఈ నెల 11న ఢిల్లీలో రాష్ట్రపతి చేతుల మీదుగా స్వచ్ఛ సర్వేక్షణ్ ర్యాంక్‌లను అందిస్తారన్నారు.

బీసీ సంక్షేమ సంఘం క్యాలెండర్ ఆవిష్కరణ

విశాలాంధ్ర-గుంటూరు కార్పొరేషన్: బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర యువజన ప్రధాన కార్యదర్శి కొల్లూరి హనుమంత రావు ఆధ్వర్యంలో శనివారం బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర యువజన కార్యాలయంలో నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరణ జరిగింది. ముఖ్యఅతిథిగా పాల్గొన్న బీసీ సంక్షేమ సంఘం జాతీయ ప్రధాన కార్యదర్శి, రాష్ట్ర యువజన అధ్యక్షులు కుమ్మర క్రాంతికుమార్ కొత్త సంవత్సర క్యాలెండర్‌ని ఆవిష్కరించారు. జిల్లా బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు పారెపల్లి మహేష్, రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ కోలా అశోక్, బీసీ నాయకులు కోలా మణికంఠ, బీసీ నాయకులు పాల్గొన్నారు.

మున్సిపల్ కార్మికుల పాలిట శాపంగా వైసీపీ ప్రభుత్వం

విశాలాంధ్ర-గుంటూరు : మున్సిపల్ కార్మికుల పాలిట వైసీపీ ప్రభుత్వం శాపంగా మారిందని గుంటూరు తూర్పు నియోజకవర్గ టీడీపీ ఇన్‌చార్జ్ నసీర్ అహ్మద్, జనసేన నగర అధ్యక్షులు నేరెళ్ల సురేష్ అన్నారు. జగన్ రెడ్డి తమకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలంటూ గత కొన్ని రోజులుగా గుంటూరు నగరపాలక సంస్థ కార్యాలయం వద్ద మున్సిపల్ కార్మికులు చేస్తున్న నిరసన దీక్షలో శనివారం వారు పాల్గొని మద్దతు తెలియజేశారు. అధికారంలోకి రాకముందు జీతాలు పెంచుతా మంటూ, ఉద్యోగాలు పర్మినెంట్ చేస్తామంటూ ప్రగల్భాలు పలికిన జగన్ రెడ్డి అధికారంలోకి వచ్చిన తర్వాత వారికి ఇచ్చిన హామీని విస్మరించారని అన్నారు.

8న వైఎస్సార్ పెన్షన్ వేడుక

విశాలాంధ్ర-దుర్గి : స్థానిక మండల ప్రజా పరిషత్ కార్యాలయం వద్ద ఈ నెల 8వ తేదీ ఉదయం 10 గంటలకు(సోమవారం) వైఎస్సార్ పెన్షన్ కానుక కార్యక్రమం జరుగు తుందని ఎంపీపీ యేచూరి సునీత సాయి శంకర్, ఎంపీడీవో సమతావాణి అన్నారు. ఈ వేడుకకు ప్రభుత్వ విప్, మాచర్ల శాసనసభ్యులు పిన్నెల్లి రామకృష్ణారెడ్డి విచ్చేసి పెంచిన పెంపు కానుక పెన్షన్లను లబ్ధిదారులకు ఆయన అందిస్తారని చెప్పారు. వలంటీర్లు పెన్షన్ లబ్ధిదారులను వెంట తీసుకురావాలని సూచించారు. కావున మండల ప్రజాప్రతినిధులు, అధికారులు, సచివాలయ సిబ్బంది తప్పక పాల్గొనవలసినదిగా వారు తెలిపారు.

క్రీడా విజేతలకు డ్రెస్ కోడ్

విశాలాంధ్ర-దుర్గి : మండలంలో ఆయా సచివాలయాల పరిధిలో జరిగిన ఆడుదాం ఆంధ్ర వివిధ క్రీడోత్సవాల్లో పలువురు గెలుపొందారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయం వద్ద గెలుపొందిన విజేతలకు శనివారం ఎంపీపీ యేచూరి సునీత సాయి శంకర్, ఎంపీడీవో సమతావాణి టీషర్ట్, టోపి అందజేశారు. ఈ కార్యక్రమంలో కార్యాలయ ఏఓ శివప్రసాద్, పంచాయతీ కార్యదర్శులు, గ్రేడ్-5 సెక్రటరీలు ఉన్నారు.

వైసీపీ ఓట్ల దొంగల పట్ల అప్రమత్తంగా ఉండాలి

విశాలాంధ్ర-చిలకలూరిపేట : తెలుగుదేశం-జనసేన కార్యకర్తలంతా వైసీపీ ఓట్ల దొంగల పట్ల అప్రమత్తంగా ఉండాలని మాజీ మంత్రి, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ప్రత్తిపాటి పుల్లారావు సూచించారు. రాష్ట్రంలో వైసీపీకు ఓటమి ఖాయమైన పరిస్థితుల్లో విపక్షాల ఓట్ల జాబితాల్లో గోల్‌మాల్‌కు జగన్ రెడ్డి ముఠా ఎంతకైనా తెగించే అవకాశం ఉందన్నారు. సొంత పార్టీ నేతలే జగన్ బై బై అని పారిపోతున్న పరిస్థితుల్లో బ్లూ బ్యాచ్ విపక్షాల ఓట్లు తొలగించడం, దొంగఓట్లు చేర్పించడమే పనిగా పెట్టుకున్నారని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. పట్టణ పార్టీ నాయకులతో ప్రత్తిపాటి సమీక్షా సమావేశం నిర్వహించారు. ఓటరు జాబితా విషయంలో జాగురకతతో ఉండడంతో పాటు వైసీపీ ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని ఆయన సూచించారు. టీడీపీ హయాంలో జరిగిన అభివృద్ధిని ప్రజలకు వివరించాలని కోరారు. తొలి విడత మేనిఫెస్టోలో భాగంగా చంద్రబాబు ప్రకటించిన 6 పథకాల్ని విస్తృతంగా ప్రచారం చేయాలని సూచించారు. మినీ మేనిఫెస్టో పథకాలపై ప్రతి ఇంట్లో రిజిస్ట్రేషన్ విధిగా జరగాలన్నారు. ఓటర్ల పరిశీలనపై ఎవరూ నిర్లక్ష్యం చేయొద్దని, జాబితాపైనే ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు.

ఆగని ద్విచక్రవాహన చోరీలు

విశాలాంధ్ర-శావల్యాపురం: మండలంలోని పలు గ్రామాల్లో ద్విచక్ర వాహన చోరీలు ఆగడంలేదు. గ్రామాలలో రోజు రోజుకు చోరీలు పెరిగిపోతుండడంతో వాహనదారులు ఆందోళనకు గురవుతు న్నారు. ఇళ్లవద్ద నిలిపి ఉంచిన వాహనాలను గుర్తు తెలియని వ్యక్తులు అవలీలగా చోరీచేస్తున్నారు. ఇటీవల కాలంలో పిచికలపాలెం గ్రామంలో రెండు, చిన కంచర్ల గ్రామంలో ఒక ద్వచక్ర వాహణం చోరికి గురికాగ, ప్రస్తుతం గుంటుపాలెం గ్రామంలో పల్సర్ వాహనం చోరికి గురైంది. మండలంలో సరైన గస్తీ నిర్వహణ లేకపోవడంతో ద్వచక్ర వాహనాలు చోరికి గురవుతున్నాయని మండలంలోని ప్రజలు వాపోతున్నారు. తక్షణమే పోలీసులు గస్తీని ముమ్మరం చేసి చోరీల నివారణకు అడ్డుకట్ట వేయాలంటూ మండలంలోని ప్రజలు కోరుతున్నారు.

అంగన్వాడీలపై ఎస్మా ప్రయోగం జగన్ రెడ్డి అరాచక పాలనకు పరాకాష్ఠ

విశాలాంధ్ర వినుకొండ : పల్నాడు జిల్లా టీడీపీ అధ్యక్షులు జీవీ ఆంజనేయులు శనివారం విలేకరులతో మాట్లాడుతూ తక్షణమే జీవో 2 ఉపసంహరించుకోవాలి.అంగన్వాడీల కన్నీటిలో జగన్ రెడ్డి ప్రభుత్వం కొట్టుకుపోవడం ఖాయం అంగన్వాడీలపై ఎస్మా ప్రయోగం జగన్ రెడ్డి నిరంకుశ పాలనకు, పెత్తందారీ పోకడలకు నిదర్శనం. ఎస్మా ప్రయోగిస్తూ సమ్మె నిషేధించడానికి రాష్ట్రమేమైనా జగన్ రెడ్డి జాగీరా? ప్రజాస్వామ్యంలో నిరసనలు తెలిపే హక్కు ప్రతి ఒక్కరికీ ఉంటుంది. అంగన్వాడీలు సమ్మె చేస్తున్నదే జీతాల పెంపుపై అయినప్పుడు సమ్మె చేసిన కాలానికి వేతనాలు తగ్గించడమేంటి జగన్ రెడ్డీ? ఉన్న వ్యవస్థ భరించలేనప్పుడు విప్లవం పుడుతుంది అని జీవి అన్నారు. రాష్ట్రంలో జరుగుతోన్నది అదే.అరచేతిని అడ్డుపెట్టి సూర్యుడిని ఆపలేరు. జీవోలతో అంగన్వాడీల న్యాయపోరాటాన్ని అడ్డుకోలేరు.. తక్షణమే జీవో నెంబర్ 2ను ఉపసంహరించుకోవాలి. అంగన్వాడీల పోరాటానికి తెలుగుదేశం పార్టీ సంపూర్ణ మద్దతు తెలుపుతోంది. అంతిమ విజయం అంగన్వాడీలదే. ఒక్కో అంగన్వాడీ కార్యకర్త అపరకాళిగా మారి జగన్ రెడ్డి ప్రభుత్వాన్ని ఓడించడం ఖాయం అన్నారు.

నేటితో ముగియనున్న విశాలాంధ్ర పుస్తక ప్రదర్శన

విశాలాంధ్ర-గుంటూరు : విశాలాంధ్ర బుక్ హౌస్ ఆధ్వర్యంలో గుంటూరు లాడ్జిసెంటర్ లోని ఏఎల్ బీఈడీ కళాశాల ఆవరణలో ఏర్పాటు చేసిన 23వ పుస్తక మహోత్సవం (పుస్తక ప్రదర్శన) నేటి(ఆదివారం)తో ముగియనున్నట్లు గుంటూరు బుక్ హౌస్ మేనేజర్ ఎం.మల్లిఖార్జునరావు ఒక ప్రకటనలో తెలిపారు. పుస్తక ప్రియులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. శనివారం రాత్రి మాజీ మంత్రి డొక్కా మాణిక్యవరప్రసాద్ పుస్తక ప్రదర్శనను సందర్శించారు. ఈ సందర్భంగా ప్రదర్శనలో ఏర్పాటు చేసిన వివిధ రచయితల పుస్తకాలను డొక్కా తిలకించారు.

బోడయ్యకు నివాళి

విశాలాంధ్ర-తాడేపల్లి : తాడేపల్లి సీతానగరంకి చెందిన వైసీపీ సీనియర్ నాయకులు సాతుపాటి బోడయ్య(78) అనారోగ్య కారణాలతో శనివారం కన్నుమూశారు. విషయం తెలుసుకున్న వైసీపీ ఎంటీఎంసీ అధ్యక్షులు దొంతి రెడ్డి వేమారెడ్డి భౌతిక కాయాన్ని సందర్శించి పూల మాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా బోడయ్య కుటుంబ సభ్యులకు ప్రగాఢ సంతాపాన్ని సానుభూతి తెలియజేశారు.

చిర్రావూరులో వైఎస్సార్ పెన్షన్ పంపిణీ



విశాలాంధ్ర-తాడేపల్లి : మంగళగిరి తాడేపల్లి కార్పొరేషన్ పరిధిలోని శనివారం చిర్రావూరు గ్రామ సచివాలయంలో వైఎస్సార్ పెన్షన్ పంపిణీ కార్యక్రమంలో వైసీపీ ఎంటీఎంసీ నగర అధ్యక్షులు దొంతి రెడ్డి వేమారెడ్డి పాల్గొని వైఎస్సార్ పెన్షన్ కానుకను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో వైసీపీ తాడేపల్లి మండల రూరల్ అధ్యక్షులు అమరా నాగయ్య, ఇప్పటం పీఏసీఎస్ అధ్యక్షులు మేకల సాంబశివరావు, మండల మాజీ అధ్యక్షులు పాటిబండ్ల కృష్ణమూర్తి, శివాలయం ట్రస్ట్ బోర్డు చైర్మన్ మేకల నాగేశ్వరరావు, తాడేపల్లి మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ దొంతి రెడ్డి రామకృష్ణారెడ్డి, కుంచనపల్లి గ్రామ అధ్యక్షులు మిరియాల రాంబాబు, కొలనుకొండ గ్రామ అధ్యక్షులు నూతక్కి శ్రీనివాసరావు, తదితరులు పాల్గొన్నారు.

8వ తరగతి టిసి పోయినది

పోతునూరి బ్రహ్మయ్య తండ్రి మల్లయ్య అను నేను పల్నాడు జిల్లా, వెల్దుర్తి మండలం, ఉప్పలపాడు గ్రామ నివాసినై యున్నాను. అయితే నా కుమార్తె పోతునూరి సంధ్య ఉప్పలపాడు గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 8వ తరగతి చదివి, టిసి తీసుకొని పిడుగురాళ్ల ఆక్స్‌ఫర్డ్ స్కూలుకు వెళుతుండగా ఈ నెల 2న ఉప్పలపాడు బస్టాండ్‌లో టిసి కనిపించకుండా పోయినది. ఎంత వెతికినను కనబడటం లేదు. ఎవరికైనా దొరికిన యెడల సెల్ నెం. 9014129883 కు తెలియజేయగలరు.